APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 183 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 ఆదివారం 23 ఆగస్టు 2026 వెల : 05/-

## 'వందేమాతరం'పై కీలక తీర్మానం..

### ఆమోదం తెలిపిన బీజేపీ..



ఆగష్టు 22 : 'వందేమాతరం' గౌరవ ప్రతిష్ఠలను కాపాడటం కోసం ప్రవేశపెట్టిన కీలక తీర్మానానికి భారతీయ జనతా పార్టీ ఆమోదం తెలిపింది. శనివారం జరిగిన బీజేపీ

మిగతా 2లో...

గృహ హింస, వరకట్న వేధింపుల కేసులో జోగి రమేశ్

## కుటుంబానికి ఊరట..



ఆగష్టు 22 : గృహ హింస, వరకట్న వేధింపుల కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబానికి భారీ ఊరట లభించింది. జోగి రమేశ్, ఆయన కుమారుడు జోగి రాజీవ్ సహా వారి కుటుంబసభ్యులకు విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో

2 లో

ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే

# అది ఎవరితప్పు?

● మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు ● గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ ● రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపు ● గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారన్న సీఎం ● ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తామని హామీ



అమరావతి,ఆగష్టు 22 : మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ

2 లో



## సంస్కరణలు పూర్తయ్యాయి..

### ఇక 100 శాతం

# ఫలితాలే లక్ష్యం

- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి - ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే నంబర్ వన్ గా నిలుపుతామని ప్రకటన

అమరావతి,ఆగష్టు22 :రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణల శకం పూర్తయిందని, ఇకపై నూరు శాతం ఫలితాలు సాధించడమే అందరి లక్ష్యం కావాలని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయనగరం

2 లో



## అక్రమ భవనాలన్నీ

# కూల్చేస్తాం

● గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి
● ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్
● అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన
● సెట్‌బ్యాక్‌లు లేని భవనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడి

▶▶ మిగతా 2వ పేజీలో..

నోరు తెరిస్తే అబద్ధాలు..

# అడుగు వేస్తే అరాచకం

## జగన్ పై మంత్రి పార్థసారథి ఫైర్

● డీఎస్సీపై జగన్ అబద్ధాలు.. ఏపీపీఎస్సీ స్కాంను కప్పిపుచ్చేందుకేనని మంత్రి విమర్శలు ● వైసీపీ హయాంలో ప్లంబర్లు, కూలీలతో గ్రూప్-1 పేపర్లు దిద్దించారని ఆరోపణ ● ఏపీపీఎస్సీ స్కాంపై సిట్ నివేదికపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్ ● అసెంబ్లీకి రాకుండా జగన్ పారిపోతున్నారని ఎద్దేవా ● యువతకు ఉద్యోగాలివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ

మంగళగిరి, ఆగష్టు 22 : వైసీపీ అధ్యక్షుడు జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు, అడుగు వేస్తే అరాచకం తప్ప మరొకటి ఉండదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించిన ఘోరాలను కప్పిపుచ్చుకోవడానికే, నేడు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న మెగా డీఎస్సీపై జగన్, ఆయన పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1



2లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళం వెళ్లిన పవన్ కల్యాణ్



అమరావతి, ఆగష్టు 22 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల తన కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. అయితే, తదుపరి చికిత్స నిమిత్తం కేరళం రాష్ట్రానికి వెళ్లారు. త్రిస్సూర్ సమీపంలోని ఓ

మిగతా 2లో...

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా

## తీర్చిదిద్దే దిశగా అడుగులు



హైదరాబాద్, ఆగష్టు 22 : తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు

2 లో

# ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో 69వ బూత్‌లో ఇంటింటి ప్రచారం





యాడికి ఆగస్టు 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు 69వ బూత్ పరిధిలో శనివారం నాయకులు, కార్యకర్తలు 'డోర్ టు డోర్' (ఇంటింటి ప్రచారం) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికీ తిరుగుతూ స్థానిక ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 69వ బూత్ ఇంచార్జ్ మధురాజు, క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తెల్లాకుల వెంకటేష్లతో పాటు ముఖ్య నాయకులు ఫిరోజ్ భాష, ఫైబర్ చందు, గుండా నారాయణస్వామి మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపూడిలో పీజీఆర్ఎస్ అర్జీపై తహసీల్దార్ షలీమ విచారణ

బాపట్ల: బాపట్ల మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన వేగిరాజు పార్వతి తన తల్లిదండ్రుల మరణానంతరం పెన్షన్ మంజూరు కోసం అవసరమైన ఆధారిత ధ్రువపత్రం మంజూరు చేయాలని కోరుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీ దాఖలు చేశారు. ఈ అర్జీపై స్పందించిన బాపట్ల తహసీల్దార్ షలీమ మర్రిపూడి గ్రామంలోని అర్జీదారు ఇంటి వద్ద క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీదారుకు సంబంధించిన కుటుంబ వివరాలను తెలుసుకుని, ఆధారిత ధ్రువపత్రం మంజూరుకు అవసరమైన అన్ని పత్రాలను పరిశీలించారు. పత్రాల పరిశీలన అనంతరం వచ్చే మంగళవారం నాటికి ఆధారిత ధ్రువపత్రం మంజూరు చేయనున్నట్లు తహసీల్దార్ షలీమ అర్జీదారుకు తెలిపారు. ఈ విచారణలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, మర్రిపూడి గ్రామ



రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?

విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆ దుర్మార్గాలను సరిదిద్దడానికే మాకు మూడేళ్ల సమయం పడుతోంది. ఇప్పుడు మేం ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచారు" అని చంద్రబాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని చెప్పి రోడ్లు కూడా వేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక రోడ్ల రూపురేఖలు మార్చాం. ప్రజలు ఈ చెత్తతో పాటు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలి. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. అప్పుడే రాజకీయ నేతలూ తప్పులు చేయరు" అని పిలుపునిచ్చారు. 'దీపం 2.0' ద్వారా నాలుగు నెలలకు ఒకసారి మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను ఆడబిడ్డల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో ఇప్పుడు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు విద్యార్థులు వస్తున్నారని, ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ప్రతి గ్రామం 'జీరో వేస్ట్' గ్రామంగా మారాలని ఆకాంక్షించారు. "రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాల ద్వారా చెత్త సేకరించి, నిత్యావసర సరుకులు అందిస్తున్నాం. 'స్వయం' పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం" అని వివరించారు. ఈ సందర్భంగా పలు హామీలు ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభిస్తున్నామన్నారు. వచ్చే నెలలోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరందిస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మిస్తామని చెప్పారు. స్థానిక యువతకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి నైపుణ్యాలు అందిస్తామన్నారు. రూ.29 కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి, మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు.

## సంస్కరణలు పూర్తయ్యాయి.. ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం

దాసన్నపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు పూర్తయ్యాయని, ఇప్పుడు పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. గత ఏడాది సంస్కరణల ఫలితంగా అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, అయితే ఇది తొలిమెట్టు మాత్రమేనని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫలితాలతో సంతృప్తిగా లేరని, నూరు శాతం ఫలితాలనే ఆశిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా ఒక క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా వినూత్న పద్ధతుల్లో మెళకువలు నేర్పాలని సూచించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో వలస కుటుంబాలను, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను చూసి చలించిపోయానని, అప్పుడే విద్యారంగంలో సంస్కరణలు తేవాలని నిర్ణయించుకున్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. విద్యాశాఖ ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని తాను నమ్ముతానని పేర్కొన్నారు. విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక 10 వేల పాఠశాలల్లో 'వన్ క్లాస్ వన్ టీచర్' విధానం తెచ్చామని, డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. ఈ ఏడాది మరో డీఎస్సీ ద్వారా అదనంగా 3 వేల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించడం, ఉత్తమ ఉపాధ్యాయులను శిక్షణ కోసం సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు పంపడం వంటివి చేపట్టామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఆలోచనా విధానం కూడా మారుతోందని, వారిని అర్థం చేసుకుని బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నేపథ్యంలో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారి ద్వారా ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనేతర భారాన్ని పూర్తిగా తగ్గించామని, వారికి అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానాన్ని రూపొందించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## 'వందేమాతరం'పై కీలక తీర్మానం.. ఆమోదం తెలిపిన బీజేపీ..

నూతన జాతీయ పదాధికారుల సమావేశంలో 10 పాయింట్లతో ఈ తీర్మానాన్ని బీజేపీ ఆమోదించింది. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. వందేమాతరం గేయంలోని తొలి 2 చరణాలను మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పూర్తి 6 చరణాలను పాడి, వందేమాతరం గౌరవాన్ని కాపాడుతామని స్పష్టం చేసింది. 2026 పార్లమెంట్ చట్టాన్ని బీజేపీ సమర్థించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు 'వందేమాతరం' బలికాదని తేల్చి చెప్పింది. 'వందేమాతరం' గౌరవ ప్రతిష్ఠలను కాపాడతామని బీజేపీ ప్రతిజ్ఞ చేసింది. దేశవ్యాప్తంగా 'వందేమాతరం' ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టింది.

## గృహ హింస, వరకట్న వేధింపుల కేసులో జోగి రమేశ్ కుటుంబానికి ఊరట..

బాధితురాలైన (మేఘన) లేదా సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరించడం, ప్రభావితం చేయడం లేదా ప్రలోభపెట్టడం చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. విచారణాధికారి (IO) సూచించిన తేదీలు, సమయాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

## అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం

హైదరాబాద్, ఆగష్టు 22 : హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కేవలం 50 గజాల స్వల్ప విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మించడమే కాకుండా, దానిపై అదనంగా పెంట్‌హౌస్‌ను కూడా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బిల్డర్ సాజిద్ నిర్మించే భవనాలన్నీ అత్యంత నాసిరకంగా ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అంజయ్య నగర్ ప్రాంతంలో ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా పాటించకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారని రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను ఆక్రమించి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపట్టారని, వీటిలో అధిక శాతం ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఆయా భవనాలను యజమానులు వెంటనే ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన అన్ని భవనాలను కూల్చివేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగు వేస్తే అరాచకం

కుంభకోణంపై హైకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన నివేదికపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా అని మంత్రి సవాల్ విసిరారు. "నాడు గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించినట్లే, నేడు ఏపీపీఎస్సీ స్కామ్‌ను కప్పిపుచ్చుకోవడానికి మెగా డీఎస్సీపై బురదజల్లడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీపై వైసీపీ నేతలు 300 కేసులు వేయగా, వాటి వెనుక కుట్ర ఉందని న్యాయస్థానమే అభిప్రాయపడింది" అని పార్థసారథి గుర్తుచేశారు. వైసీపీ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రూప్-1 పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో కాకుండా, ప్రైవేట్ రిసార్టుకు తరలించి తమకు అనుకూలమైన వారితో మూల్యాంకనం చేయించారని మంత్రి ఆరోపించారు. "ప్లంబర్లు, కార్పెంటర్లు, రోజువారీ కూలీలు, పరీక్ష రాసిన వారి కుటుంబ సభ్యులతోనే పేపర్లు దిద్దించినట్లు సిట్ నివేదికలోనే బట్టబయలైంది. జవాబు పత్రాల్లో విచ్చలవిడిగా వైట్నర్ వాడటం, డూప్లికేట్ ఓఎంఆర్ షీట్లు సృష్టించడం ద్వారా అర్హులైన పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎఫ్ఎస్ఎల్ ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఎంపికైన 165 మంది అభ్యర్థుల్లో 95 శాతం మంది పేపర్లలో తీవ్ర అవకతవకలు జరిగాయని, 89 పత్రాల్లో ఎగ్జామినర్ సంతకాలు కూడా సరిపోలలేదని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకంతోనే 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టారని పార్థసారథి తెలిపారు. పెట్టుబడులు ఆకర్షించి ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తూ, ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన పాపాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే 11 మంది ఎమ్మెల్యేలున్నా జగన్ అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. నాడు ఒక్కరైనా లోక్ సత్తా జయప్రకాశ్ నారాయణ, బీజేపీ కిషన్ రెడ్డి అసెంబ్లీలో ఒంటరి పోరాటం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలో యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళం వెళ్లిన పవన్ కల్యాణ్

ఆయుర్వేద వైద్యశాలలో ప్రత్యేక థెరపీ ద్వారా పవన్ చికిత్స చేయించుకోనున్నారు. ఈరోజు (శనివారం) సాయంత్రం కొచ్చి విమానాశ్రయానికి ఆయన చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చికిత్స అందించనున్న ఆయుర్వేద వైద్యశాలకు పవన్ కల్యాణ్ బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం ఎంపీడీవో వి.చంద్రశేఖర్"



తాడేపల్లిగూడెం ఆగస్టు 22 (నేటి-శుభోదయ) ప్రతి ఒక్కరూ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ దిశగా అడుగులు వేస్తే స్వచ్ఛ ఆంధ్ర సుశాధ్యమవుతుందని దీంతో స్వర్ణాంధ్ర లక్ష్యం చేదించవచ్చని ఎంపీడీవో వి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. తాడేపల్లి గూడెం రూరల్ మండలం పెద తాడేపల్లి లో మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం పై అవగాహన కల్పించి తడి చెత్త, పొడి చెత్త స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘునాధరాజు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సమ్మిళిత విద్యే.. సమున్నత భవిష్యత్తు!



పులిచెర్ల, ఆగష్టు 22,(నేటి శుభోదయ) : అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణలో భాగంగా నాలుగో రోజు శిక్షణను శుక్రవారం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సీడీపీఓ వాణిశ్రీదేవి మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను తొలిదశలోనే గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా విద్య అందించాలని సూచించారు. అన్ని పిల్లలతో సమానంగా వారికి అవకాశాలు కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు ఆటపాటల ద్వారా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లల అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకు వివరించేందుకు ప్రతి నెల నాలుగో శనివారం ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రీస్కూల్ విద్య బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీ వాణి, డీఆర్పీలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటికే మొదటి ప్రాధాన్యత

**16 టీఎంసీలకుగాను సుమారు 9 నుండి 10 టీఎంసీల నీరు మాత్రమే వినియోగానికి అందుబాటులో ఉంటుంది.- హెచ్ఎన్ఎన్ఎస్ ద్వారా 4 టీఎంసీల కేటాయింపులు.. నీటిని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, పొదుపుగా వాడుకోవాలి.. రైతులు మరియు ప్రజలు అధికారులకు సహకరించాలి.. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



అనంతపురం బ్యూరో ఆగస్టు 22 : నేటి శుభోదయ అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం హెచ్.ఎన్.ఎస్.ఎస్ హెచ్.ఎల్.సి కాలువ నీటి వినియోగం, నీటి లభ్యతపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 2-3 నెలలుగా ఎల్.నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, జిల్లాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సీజన్‌లో సగటు సాధారణ వర్షపాతం కంటే 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, గత రెండేళ్లతో పోలిస్తే ఈ సంవత్సరం పరిస్థితి భిన్నంగా ఉందని, ఐఎండీ నివేదికల ప్రకారం మాన్సూన్ ప్రభావం తగ్గిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే 6 నెలల నుండి సంవత్సరం వరకు నీటికి ఇబ్బంది పరిస్థితులు ఉండే అవకాశం ఉందని, ఎల్.నినో అనేది అసాధారణ వాతావరణ మార్పు కాబట్టి, ముందస్తుగా ఖచ్చితమైన అంచనాలు వేయడం కష్టమన్నారు. రెండున్నర నెలలుగా తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. జిల్లాలోని 70 శాతం గ్రామాల త్రాగునీరు హెచ్ఎల్సి, పిఏబిఆర్ డ్యామ్, జిబిసి (గుంతకల్లు బ్రాంచ్ కెనాల్) లపైనే ఆధారపడి ఉందని, నీటి పంపింగ్ కోసం అత్యవసర చర్యలు చేపట్టామన్నారు. రాబోయే సమయాన్ని దృష్టిలో ఉంచుకుని మొదటి ప్రాధాన్యతగా తాగునీటి సరఫరాకే ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. జిల్లా పరిషత్ ద్వారా అత్యవసర నీటి సరఫరాకు రూ. 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, డిఎంఎఫ్ ద్వారా రూ. 3 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 1 కోటి (అందులో రూ. 50 లక్షలు అత్యవసర తాగునీటికి) మంజూరు చేయడం జరిగిందని, అవసరమైతే డిఎంఎఫ్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం జిల్లాకు హెచ్ఎల్సి ద్వారా 16 టీఎంసీల కేటాయింపులు ఉన్నప్పటికీ, వర్షాలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, ఆవిరి కావడం మరియు ఇంకుడు నష్టాల వల్ల 40 శాతం నుండి 45 శాతం వరకు నీటి నష్టం జరిగే అవకాశం ఉందని, 16 టీఎంసీలకు గాను సుమారు 9 నుండి 10 టీఎంసీల నీరు మాత్రమే వినియోగానికి అందుబాటులో ఉంటుందన్నారు. నీటి వినియోగంలో మొదటి ప్రాధాన్యత ఖచ్చితంగా త్రాగునీటికే ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే 12 నెలల కాలానికి నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్.నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఇరిగేషన్ పంటలకు బదులుగా ఐడి (×ణ) పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిఎమ్‌డిఎస్ (ప్రవీణూ - ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్) మరియు పెల్లటైజేషన్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నామని, తక్కువ వర్షపాతం ఉన్నా ఈ పద్ధతుల వల్ల పంట దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. ఎల్.నినో అనేది ఒక సంవత్సరంలోనే అయిపోతుంది అనేదానికి లేదని, ఈ విషయం ప్రతి గ్రామానికి వెళ్లి తెలియజేయాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది, ఇతర కార్యక్రమాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెచ్ఎల్సి నుండి 1500 క్యూసెక్కుల నీరు వస్తుండగా, పిఏబిఆర్ నింపుతున్నామన్నారు. హెచ్ఎన్ఎన్ఎస్ ద్వారా 4 టీఎంసీల కేటాయింపులు రాగా, జిడిపల్లిని (1.6 టీఎంసీల) పూర్తిగా నింపడంతో పాటు పిఏబిఆర్, జిబిసి కాలువల ద్వారా గుంతకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను నింపుతున్నామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని గొల్లపల్లి, మరాల, చెర్లోపల్లి రిజర్వాయర్లలో ప్రస్తుతం నీటి మట్టాలు చాలా తక్కువగా ఉన్నాయని, వీటిని ప్రాధాన్యత క్రమంలో నింపడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కెనాల్స్ ద్వారా నీటి రాకపోకలను పర్యవేక్షించడానికి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో ఉమ్మడి బృందాలను ఏర్పాటు చేశామని, కర్ణాటక సరిహద్దు నుండి పిఏబిఆర్ మరియు జిబిసి కెనాల్స్ వెంట వీరు రాత్రి, పగలు షిఫ్టులలో పర్యవేక్షిస్తున్నారన్నారు. గత 30 ఏళ్ల డేటాను పరిశీలిస్తే 2016-17లో అత్యల్పంగా 10 టీఎంసీల కేటాయింపు వచ్చినప్పుడు 12 టీఎంసీల త్రాగునీటికే వాడామని, కాబట్టి, రైతులు మరియు ప్రజలు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని, నీటిని వృథా చేయకుండా సహకరించాలని కోరుతున్నామన్నారు. రాబోయే 7 నుండి 10 రోజులలో వర్షపాత పరిస్థితిని బట్టి ఐఎబి సమావేశం నిర్వహించి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 577 పంచాయతీలు ఉన్నాయని, 1100కి పైగా హ్యాబిటేషన్లు ఉన్నాయని, వాటిని రెడ్, ఆరెంజ్, గ్రీన్ గా హ్యాబిటేషన్లని మూడు గ్రూపులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారుగా 660 కి పైన గ్రీన్ లో హ్యాబిటేషన్లు ప్రస్తుతానికి ఉన్నాయని, 120 దాకా హ్యాబిటేషన్స్ ఇబ్బందిగా ఉన్నాయని, జిల్లాలో సుమారుగా రెండు నుండి మూడు వేలదాకా డ్రింకింగ్ వాటర్ రిలేటెడ్ బోర్లు ఉన్నాయని, ప్రతి ఒక్క బోర్ ని ఒక సచివాలయం సిబ్బందితో అడాప్ట్ చేయడం జరిగిందని, వాటికి దానికి సంబంధించి బాధ్యత ఇవ్వడం జరిగిందని, ఆ బోర్ కి ఒకవేళ ఏదైనా టెక్నికల్ గా సమస్య ఉండి పనిచేయకుంటే స్థానికంగా ఆ సచివాలయం సిబ్బంది ఎంపిడిఓలతో, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుకొని స్థానిక నిధుల నుంచి పనిచేసేలా చూడాలని ఆదేశాలు ఇచ్చి ఉన్నామన్నారు. ఆ పంచాయతీలో నిధులు సరిపోని పరిస్థితిలో పంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవో మాట్లాడుకుని దానిని పరిష్కారం చేయగలుగుతారని, ఒకవేళ వాళ్ళ స్థాయిలో కూడా అవ్వలేని పరిస్థితిలో, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఫండ్ నుంచిమంజూరు చేయడం జరిగిందని, అవసరమైతే డిఎంఎఫ్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం జిల్లాకు హెచ్ఎల్సి ద్వారా 16 టీఎంసీల కేటాయింపులు ఉన్నప్పటికీ, వర్షాలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, ఆవిరి కావడం మరియు ఇంకుడు నష్టాల వల్ల 40 శాతం నుండి 45 శాతం వరకు నీటి నష్టం జరిగే అవకాశం ఉందని, 16 టీఎంసీలకు గాను సుమారు 9 నుండి 10 టీఎంసీల నీరు మాత్రమే వినియోగానికి అందుబాటులో ఉంటుందన్నారు. నీటి వినియోగంలో మొదటి ప్రాధాన్యత ఖచ్చితంగా త్రాగునీటికే ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే 12 నెలల కాలానికి నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్.నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఇరిగేషన, డిఎంఎఫ్ ఫండ్ నుంచి గాని మంజూరు తీసుకొని ముందుకు వెళ్తామని, ఈ విధంగా ఒక ఎస్కలేషన్ మ్యాట్రిక్స్ పెట్టడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ 24/7 సిబ్బంది అందుబాటులో ఉంటారని, అక్కడికి ఫోన్ చేసి సమస్య తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజగోపాల్, పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్



విజయవాడ, ఆగస్టు 22 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ వి.కె. సీనా నాయక్ ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ చైర్మన్ , ఈఓ ముఖ్యమంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేసారు

# 12వ డివిజన్‌లో టీడీపీ డోర్ టూ డోర్

**కార్యక్రమాన్ని పూర్తి చేసిన బూత్ కన్వీనర్లకు నగదు ప్రోత్సాహకం అందచేసిన ఎమ్మెల్యే గద్దె**



విజయవాడ, ఆగస్టు 22 (నేటి శుభోదయ):- ఒక పండుగ వాతావరణంలో తూర్పు నియోజకవర్గంలో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. తూర్పులోని 12వ డివిజన్‌లో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేసిన బూత్ కన్వీనర్లను అభినందన, నగదు బహూకరణ కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని 57 మందికి ఒకొక్కరికి రూ.2 వేలు చొప్పున నగదును స్వయంగా అందచేశారు. అనంతరం డివజన్‌లోని వినుకోటి ఆదిలక్ష్మి, బొడ్డు వెంకట రమణలకు ఒకొక్కటి రూ.75 వేలు విలువ చేసే రెండు ఎగ్ కార్ట్ లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెక్ సంస్థ వారి సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ) కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.75 వేలు విలువ చేసే ఎగ్ కార్టులను ఉచితంగా అందచేస్తున్నారని తెలిపారు. ఈ స్టాల్ ద్వారా రోజుకు రూ.2 నుంచి 3 వేల వరకు సంపాదిస్తూ జీవనోపాధి పొందవచ్చునన్నారు. ఎగ్ కార్టులను పొందిన వారు చక్కగా వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధిని పొందాలని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో తూర్పు నియోజకవర్గంలో 25 ఎగ్ కార్టులను చిరు వ్యాపారస్తులకు అందచేశామన్నారు. నియోజకవర్గంలోని 12వ డివిజన్‌లో టీడీపీ డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నూటికి నూరు శాతం పూర్తి చేసిన బూత్ కన్వీనర్లను గద్దె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, రత్నం రమేష్, శింగంశెట్టి రమేష్, నాదెళ్ల రాజేష్, కొత్తపల్లి రమేష్, కర్ణా రమేష్, సతీష్ చంద్ర, పడాల గంగాధర్, నందిపాటి దేవానంద్, బచ్చులకూరి అజయ్ కుమార్, తాడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఘనంగా "స్వచ్ఛత హి సేవ" ప్రతిజ్ఞా కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 22 (నేటి శుభోదయ):- :శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే సీనా నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఇంద్రకీలాద్రిపై "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం నిర్వహించబడింది. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రీ మల్లికార్జున మహా మండపం ఏడవ అంతస్తు లో రాజగోపురం ఎదురుగా ఈ ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, సెక్యూరిటీ, ఆలయానికి సంబంధించిన అన్ని విభాగాల సిబ్బంది, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సీనా నాయక్ సిబ్బందితో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" చేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా ప్రతిరోజు కొంత సమయాన్ని పరిసరాల పరిశుభ్రత కొరకు కేటాయించాలని పిలుపునిచ్చారు. శ్రమదానం ద్వారా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌ను సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన విముక్తి: సంపూర్ణ పారిశుధ్యం కొరకు ప్రతి ఒక్కరూ గృహ, సాముదాయక మరుగుదొడ్లను వినియోగించేలా, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజం దిశగా అవగాహన కల్పించాలని కోరారు. సెప్టిక్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం వంటి అంశాలపై తోటివారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. దుర్గగుడికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకమని, మన ఆంధ్రప్రదేశ్‌ను "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఈవో స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దుర్గగుడికి వచ్చే భక్తులకు అత్యంత స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణం అందించేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఈవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పర్యవేక్షకులు, సేవకులు, పారిశుధ్య కార్మికులు



తదితరులుకీలకమని, మన ఆంధ్రప్రదేశ్‌ను "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఈవో స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దుర్గగుడికి వచ్చే భక్తులకు అత్యంత స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణం అందించేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఈవో పాల్గొన్నారు

# పిన్నెల్లి రౌడీయిజంకు పరాకాష్ట చెన్నారెడ్డి హత్య..!

**మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ విష ప్రచారం..!-ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్..!-ప్రతిభవంతులైన యువతపై వైసీపీ విష ప్రచారం..!- -మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి..**

మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 22; నేటి శుభోదయ

పిన్నెల్లి సోదర్ల రౌడీయిజానికి పరాకాష్ట వైసీపీ నేత నవులూరి చెన్నారెడ్డి దారుణ హత్య అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభివర్ణించారు. శనివారం పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలు సృష్టిస్తున్న హత్యోదంతాలపై, డీఎస్సీ పై జగన్ రెడ్డి చేస్తున్న విష ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలో ఉన్న మనవాళ్లే తన కుమారుడిని హత్య చేశారని, మీడియా సమక్షంలో హతుడి తండ్రి నవులూరి భాస్కర్ రెడ్డి కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం.. జగన్ రెడ్డి దిగజారిన రాజకీయాలను చెప్పుతో కొట్టినట్లైయిందని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ చేసిన హత్యను తనపై మోపాలని చూడటం పిన్నెల్లి సోదర్ల నీచ రాజకీయాలకు అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. పిన్నెల్లి సోదర్ల మార్పుకు రెండేళ్ల సమయం ఇచ్చామని, ఇంకా మారకుండా హత్యలు చేస్తాం.. నియోజకవర్గంలో హింసను ప్రేరేపిస్తాం అంటే సహించేది లేదు అని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు వారికి సంక్షేమం అందుతుందని, అభివృద్ధి ఫలాలను సమానంగా పొందుతున్నారని గుర్తు చేశారు. వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధిని రోల్ మోడల్ గా తీసుకుని, కూటమి పార్టీల నేతలు స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవుతుంటే.., అరాచకమే లక్ష్యంగా వైసీపీ నాయకులు అలజడులు సృష్టించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నినో విపత్తును ఎలా ఎదుర్కొని, రైతాంగాన్ని కాపాడుకోవాలని



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తుంటే.., ధర్నాలతో రైతు జీవితాలతో జగన్ ఆటలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు  ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్..! ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని తెలివి తక్కువ మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలుగు జాతికి, రాష్ట్రానికి పట్టిన దరిద్రం అని ఎమ్మెల్యే జూలకంటి విమర్శలు గుప్పించారు. అహర్నిశలు మేదస్సును దారపోసి, కష్టపడి చదివి, పోటీ పరీక్షలను తట్టుకుని మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన యువత ప్రతిభను జగన్ అండ్ కో అపహస్యం చేస్తున్నారని వాపోయ్యారు. జాబ్ క్యాలెండర్ తో దగా చేసిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శవానందంతో వైసీపీ చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. క్రెడిబులిటీ లేని వ్యక్తి క్రెడిట్ చోరీ అంటూ ఆరోపించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రోజురోజుకు వైసీపీ గ్రాఫ్ పడిపోతుందని, జీవితంలో వైసీపీ అధికారంలోకి రాదని, కూటమి ప్రభుత్వం సుస్థిరంగా అధికారంలో ఉ ంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి





మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 22; నేటి శుభోదయ

బాధితులతో కలిసి జాయింట్ కలెక్టర్, డీఆర్వోకు అర్జీలు అందజేసిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్  నరసరావుపేట: పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.  పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ కుక్కమూడశనివారం ఉదయం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ బాధితులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయపురి సౌత్, నాగార్జునసాగర్, గుళ్లపల్లి ప్రాంతాలకు చెందిన భూ సమస్యల బాధితులతో కలిసి పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ సంజన సింహా, డీఆర్వో అద్దెయ్యకు అర్జీలు సమర్పించారు.  బాధితుల భూ సమస్యలను జాయింట్ కలెక్టర్, డీఆర్వో దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు ప్రసాద్ తెలిపారు. అధికారులు సమస్యలపై సానుకూలంగా స్పందించి, నిబంధనల మేరకు పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ బాధితులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయపురి సౌత్, నాగార్జునసాగర్, గుళ్లపల్లి ప్రాంతాలకు చెందిన భూ సమస్యల బాధితులతో కలిసి పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ సంజన సింహా, డీఆర్వో అద్దెయ్యకు అర్జీల ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో విజయపురి సౌత్, నాగార్జునసాగర్, గుళ్లపల్లి ప్రాంతాలకు చెందిన భూ సమస్యల బాధితులు పాల్గొన్నారు.

# అనంత కరువుపై అసెంబ్లీలో ఎందుకు నోరు మెదపలేదు

**ప్రజల సమస్యల కంటే చంద్రబాబు భజనే ముఖ్యమా.? - చంద్రబాబు అనంతపురానికి ఏం చేశారు. --కిలోమీటర్ రోడ్డుకు రూ.150 కోట్లు ఎందుకు? --కరువుతో రైతులు వణికిపోతున్నారు.- రూ.4 వేల కోట్ల లైనింగ్.. రైతులకు నష్టమే.- సవితమ్మా.. చంద్రబాబు పొగడ్తలు కాదు, రైతుల సమస్యలు మాట్లాడండి. జగన్ తెచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎందుకు రద్దు చేశారు? - క్రెడిట్ కోసం ఆలోచిస్తే నష్టపోయేది రైతులే--సునీతమ్మా.. 30 శాతం నీళ్లు అడగడం గొప్ప విషయం కాదు.---దోపిడీ విధానం మానుకోకపోతే చరిత్రలో కలిసిపోతారు..---రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి-**




అనంత పురం బ్యూరో ఆగస్టు 22 నేటి శుభోదయ

అనంతపురం జిల్లాలో పరిస్థితులు అత్యంత అధ్వానంగా ఉన్నా నాలుగు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాకు సంబంధించిన ఒక్క సమస్యను కూడా ప్రస్తావించకపోవడం బాధాకరమని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు.అసెంబ్లీ వేదికగా సీఎం దృష్టికి జిల్లా సమస్యలను తీసుకెళ్లే గొప్ప అవకాశాన్ని 14 మంది ఎమ్మెల్యేలు సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. శనివారం అనంతపురంలోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.“అసెంబ్లీలో ప్రజల గొంతు వినిపించాలి.. భజన కాదు”జిల్లాలో పెదబబ్బులు పెట్టే నాయకులు అసెంబ్లీలో మాత్రం పనికొచ్చే మాటలు మాట్లాడలేదని ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఎంతసేపూ చంద్రబాబుకు భజన చేయడమే సరిపోతోందా? అని ప్రశ్నించారు. ప్రజలు తమ సమస్యలను చెప్పాలని గెలిపిస్తే.. ముఖ్యమంత్రి పొగడ్తలకే అసెంబ్లీ వేదికను ఉపయోగించుకోవడం దురదృష్టకరమన్నారు. “సూపర్‌సిక్స్ హామీలు ఏమయ్యాయి..”బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్లు, మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భతి, ఉద్యోగాల హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఇవన్నీ అటకెక్కించినా సూపర్‌సిక్స్ అద్భుతంగా అమలవుతోందంటూ చంద్రబాబుకు వంగి వంగి దండాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.“రైతు భరోసా అరకొర.. సున్నా వడ్డీ ఏదీ..” రైతు భరోసా అరకొరగా ఇచ్చారని, మహిళలకు సున్నా వడ్డీ పథకం అమలు కావడం లేదన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళల రుణాలపై చేసిన వడ్డీ మాఫీ కూడా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రజలు సిగ్గుపడేలా వ్యవహరించకుండా తమను గెలిపించిన ప్రజల కోసం పనిచేయాలని ఎమ్మెల్యేలకు హితవు పలికారు.“పయ్యావుల పొగడ్తలు అనంతపురానికి ఏం తెచ్చాయి?సీనియర్ నాయకుడు పయ్యావుల కేశవ్ చంద్రబాబును మరీ ఎక్కువగా పొగడ్తలతో ముంచెత్తుతున్నారని ప్రకాష్ రెడ్డి అన్నారు. “చాలామంది సీఎంలు వచ్చారు..పోయారు.. చంద్రబాబు మాత్రం అలాగే ఉన్నారు” అని చెప్పడం కాదు.. అనంతపురం జిల్లాకు చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు అనంతపురానికి ఏం చేశారు..”రాష్ట్ర విభజన తర్వాత బస్సులో ఉండి పరిపాలించారని గొప్పగా చెప్పుకోవడం కాదని, అసలు రాష్ట్ర విభజనకు చంద్రబాబు ఇచ్చిన లేఖ కూడా కారణమని ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నేడు అమరావతి పేరుతో అడ్డగోలు ఖర్చులు చేస్తున్నది ఎవరు? ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. “కిలోమీటర్ రోడ్డుకు రూ.150 కోట్లు ఎందుకు?ఒక కిలోమీటరు రోడ్డు నిర్మాణానికి రూ.150 కోట్లు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నాలుగు లేన్ల హైవే కిలోమీటరుకు రూ.10--15 కోట్లకు మించి ఖర్చు కాదని అన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.“అమరావతి పేరుతో లక్ష కోట్ల భారం ఎందుకు?మారుమూల ప్రాంతాల్లో వేలాది ఎకరాల భూములు సేకరించి.. మౌలిక సదుపాయాల కోసం మరో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని చెప్పడం ప్రజలపై భారం మోపడమేనన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.10--20 వేల కోట్లతో రాజధాని పూర్తిచేయవచ్చని చెప్పినప్పుడు ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందని గుర్తుచేశారు. “కరువుతో రైతులు వణికిపోతున్నారు”ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలో తీవ్రంగా ఉందని, అనంతపురం జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు పడుతుండటంతో రైతులు సాగుకు భయపడుతున్నారని తెలిపారు. పంట వేస్తే దిగుబడి వస్తుందో.. లేదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. “రైతుకు రూ.23 వేల వరకు భరోసా బకాయి”రైతు భరోసా కింద ఒక్కో రైతుకు ఇప్పటికీ సుమారు రూ.23 వేల వరకు బకాయిలున్నాయని ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. రైతులకు సున్నా వడ్డీ ఇవ్వడం లేదని, ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో కూడా ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం పంట పూర్తయ్యే సమయానికి ఇన్‌పుట్ సబ్సిడీ అందించేదని గుర్తుచేశారు.“పంటల బీమా భారం కూడా రైతుపైనే” వైఎస్ జగన్ హయాంలో పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వం చెల్లించేదని, ఇప్పుడు ఆ భారాన్ని రైతులపై మోపారని విమర్శించారు. గతంలో బీమా పరిహారం అందకపోవడంతో రైతుల్లో నమ్మకం పోయిందని, అందుకే కొందరు ప్రీమియం చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదన్నారు..రూ.4 వేల కోట్ల లైనింగ్.. రైతులకు నష్టమే రూ.4 వేల కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ లైనింగ్ వేయడం వల్ల వేలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. లైనింగ్, పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వకపోవడం వల్ల జిల్లాలో సుమారు 50 వేల బోర్లు ఎండిపోయాయని అన్నారు.మరో రూ.800 కోట్లు ఎందుకు వృథా? మడకశిర బ్రాంచ్ కెనాల్‌లో 70 కిలోమీటర్ల మేర కాలువ వెడల్పు, లైనింగ్ పేరుతో సుమారు రూ.800 కోట్లు వథా చేయబోతున్నారని విమర్శించారు. లైనింగ్ కోసం ఖర్చు చేసే నిధులతోనే రైతులకు శాశ్వత ప్రయోజనం కలిగించే బైపాస్ కెనాల్ పూర్తి చేయవచ్చన్నారు. “సవితమ్మా.. చంద్రబాబు పొగడ్తలు కాదు, రైతుల సమస్యలు మాట్లాడండి”మంత్రి సవిత అసెంబ్లీలో చంద్రబాబును బాగా పొగిడారని, అదే సమయంలో జిల్లాలోని రైతుల సమస్యలను ఎందుకు ప్రస్తావించలేదని ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయ క్రెడిట్ కోసం కాకుండా రైతుల భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.“జగన్ తెచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎందుకు రద్దు చేశారు?గాలేరు--నగరి నుంచి చిత్తూరు, కడప జిల్లాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా హంద్రీనీవా నీటిని అందించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని చంద్రబాబు అనధికారికంగా రద్దు చేశారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఆ నిర్ణయం వల్లే ఇప్పుడు కాలువకు లైనింగ్ టెండర్లు పిలిచారని తెలిపారు. ఆ పనులను వెంటనే ప్రారంభించాలని సవితను డిమాండ్ చేశారు. “264 చెరువులు.. అందులో 175 మడకశిరలోనే.264 చెరువులకు నీరు నింపాలనే లక్ష్యంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ కాలువ నిర్మాణానికి పూనుకున్నారని ప్రకాష్‌రెడ్డి గుర్తుచేశారు. ఇందులో సుమారు 175 చెరువులు మడకశిర నియోజకవర్గంలోనే ఉన్నాయని తెలిపారు. 40వ కిలోమీటరు నుంచే బైపాస్ చేస్తే నేరుగా ఆ చెరువులకు నీరు అందించవచ్చన్నారు. “మడకశిర నుంచి హిందూపురం.. పెనుకొండ వరకు ప్రయోజనం”బైపాస్ కెనాల్ ద్వారా మడకశిర చెరువులను నింపడంతోపాటు మిగిలిన నీటిని హిందూపురం, పెనుకొండ ప్రాంతాల చెరువులకు కూడా వినియోగించవచ్చని తెలిపారు. లైనింగ్ కోసం వథా చేసే నిధులను బైపాస్ కెనాల్‌కు మళ్లిస్తే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ప్రాజెక్టులకు ఎవరి క్రెడిట్ వస్తుందన్న దానికంటే రైతులకు నీళ్లు అందుతాయా లేదా అన్నదే ముఖ్యమని ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంటే సర్వనాశనం అయ్యేది రైతులేనని హెచ్చరించారు. లైనింగ్ వేస్తే రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అనంతపురం జిల్లా 14 మంది శాసనసభ్యులను ఇచ్చినా జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో ఎందుకు మాట్లాడటం లేదని ప్రకాష్‌రెడ్డి నిలదీశారు. అనంత కరువు గురించి అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు.   డిమాండ్ చేశారు.ఏబీఆర్ నుంచి పాపంపేట వరకు తాగునీరు అందించే పథకాన్ని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. కాంట్రాక్టర్లకు సుమారు రూ.55 కోట్ల బకాయిలు చెల్లిస్తే ఆత్మకూరు, అనంతపురం రూరల్, కగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు తాగునీరు అందుతుందని తెలిపారు.

# జాతీయ రహదారి -30 పైహోర రోడ్డు ప్రమాదం

**--- ఒక వ్యక్తి కారులోనే సజీవ దహనం --- మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**





చింతూరు, ఆగష్టు 22, నేటి శుభోదయ : జాతీయ రహదారి 30పై శు క్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి కారులోనే సజీవ దహనం కాగా మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి 30 ఎదుగురాళ్లపల్లి బొడ్డుగూడెం గ్రామాల మధ్య మద్ది గూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టీఎస్ 8 ఈజీ 9756 నెంబర్ గల కారు అగ్నికి ఆహుతవగా ఒక వ్యక్తి కారులోనే సజీవ దహనం అయ్యాడు, మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చింతూరు నుండి భద్రాచలం వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న లారీని భద్రాచలం నుండి చింతూరు వైపు వస్తున్న కారు ఓవర్ టేక్ చేయబోయి అతివేగంగా లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఇదే క్రమంలో కారు నుజ్జునుజ్జు అవ్వడంతో మంటలు చెలరేగాయని దానివలన కారులో ఇరుక్కున్న వ్యక్తి అందులోనే సజీవదాహనమైనట్టు తెలిపారు. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు

అవ్వడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతులు ఆవిడి సూర్య వినయ్ తేజ (28) రంగారెడ్డి జిల్లా, మియాపూర్, తెలంగాణ రాష్ట్రం అలాగే నిమ్మకాయల అయ్యన్న (35) సోమేశ్వరం గ్రామం, రాయవరం మండలంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ తోడ్పాటు







చింతూరు, ఆగష్టు 22, నేటి శుభోదయ ::: చింతూరు మండలంలోని లచ్చిగూడెం: గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో లచ్చిగూడెం ఎంపీపీస్ పాఠశాలను రూ. 2 లక్షల వ్యయంతో పునరుద్ధరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రెండు మరుగుదొడ్లు, విద్యుత్ పనులు, తరగతి గదుల మరమ్మతులు, పెయింటింగ్, ఐ ఈ సి ఆర్ట్‌వర్క్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, గ్రామస్థులు, సమరిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్ కుమార్ , టీం సభ్యులు దామోదర్, చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ, "పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యా వాతావరణం బలమైన పునాది. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మా సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# చిన్న వయసు నుంచే వ్యక్తిగత పరిశుభ్రత నేర్చుకోవాలి

**-రాజేంద్ర మున్సిపల్ స్కూల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం-- ఎంపీ అంబికాతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంత పురం బ్యూరో ఆగస్టు 22 నేటి శుభోదయ చిన్న వయసు నుంచే వ్యక్తిగత పరిశుభ్రత నేర్చుకోవాలని.. విద్యార్థులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. రాజేంద్ర మున్సిపల్ స్కూల్లో జరిగిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. విద్యార్థులకు పరిశుభ్రతపై ఎమ్మెల్యే, ఎంపీ అధికారులు అవగాహన కల్పించారు. భోజనంకి ముందు, తర్వాత చేతులు బాగా కడగాలని.. ప్రతి రోజు స్నానం చేయాలన్నారు. మీ ఇంట్లో కానీ, పాఠశాలలో కానీ చెత్తను బుట్టల్లో మాత్రమే వేయరాదని.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మీ ఇంటి వద్ద, పాఠశాలలో సంరక్షించాలని.. పరిశుభ్రతపై ఇంట్లో తల్లిదండ్రులకు కూడా మీరు చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అనంతరం విద్యార్థుల విద్యార్థులతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ఎస్ఈ, ఇంచార్జ్ కమిషనర్ రాజశేఖర్, ఎం హెచ్ ఓ రాజారవీంద్ర, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పి ఎల్ ఎన్ మూర్తి, బెస్త పవన్ కుమార్, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు పుల్లన్న, సాకే లక్ష్మీనరసింహ, మారుతి కుమార్ గౌడ్, సున్నం శ్రీనివాసులు, కదిరప్ప, గోపాల్ గౌడ్, వన్నూరప్ప, దాడి రమేష్, సికిందర్, మనోహర్ నాయుడు, బిల్డర్ రాము, వంశీ, డిష్ నాగరాజు, యమున, జైనుభి, సుజాతమ్మ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు





# భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి

మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 22; నేటి శుభోద య : బాధితులతో కలిసి జాయింట్ కలెక్టర్, డీఆర్వోకు అర్జీలు అందజేసిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ నరసరావుపేట పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ బాధితులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయపురి సౌత్, నాగార్జునసాగర్, గుళ్లపల్లి ప్రాంతాలకు చెందిన భూ సమస్యల బాధితులతో కలిసి పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ సంజన సింహా, డీఆర్వో అద్దెయ్యకు అర్జీలు సమర్పించారు. బాధితుల భూ సమస్యలను జాయింట్ కలెక్టర్, డీఆర్వో దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు ప్రసాద్ తెలిపారు. అధికారులు సమస్యలపై సానుకూలంగా స్పందించి, నిబంధనల మేరకు పరిశీలించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో విజయపురి సౌత్, నాగార్జునసాగర్, గుళ్లపల్లి ప్రాంతాలకు చెందిన భూ సమస్యల బాధితులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి టిడ్కో గృహ కాలనీలో నూతన బోరు వాహనం ప్రారంభం





అనంత పురం బ్యూరో ఆగస్టు 22 నేటి శుభోదయ పుట్టపర్తి మున్సిపాలిటీలో మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పుట్టపర్తి టిడ్కో గృహ కాలనీలో నూతన బోరు వాహనాన్ని ప్రారంభించారు. కాలనీలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కర్ణాటక నాగేపల్లి గ్రామంలో మృతి చెందిన రామలింగయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించారు. రామలింగయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిధంగా టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా శ్రీ సత్య సాయి బాబా నడియాడిన పుట్టపర్తిని పరిశుభ్ర పట్టణంగా మార్చేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారు. అందులో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత నిధులతో రెండు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పుట్టపర్తి మున్సిపాలిటీలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నివారణకు నడుంబిగించారు. చిత్రావతి సుందరీకరణ పనులతో పాటు పుట్టపర్తి అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచన మేరకు పుట్టపర్తి మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యం తో పాటు వీధిలైట్లు , త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ విషయంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీలోని ముఖ్య నాయకులతో పట్టణ సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు

# ఎన్నికల పనుల్లో.. 'పెద్దసారు' జాడేది?

**- ఎంపీడీవో గైర్హాజరుతో సిబ్బందికి ఇక్కట్లు..- ఓటర్ల ప్రక్రియలో పర్యవేక్షణ కరవు..- ఓటీపీ కోసం అధికారులకు తప్పని ఎదురుచూపులు..**

చిత్తూరు, ఆగష్టు 22,(నేటి శుభోదయ) :ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకున్న వేళ చిత్తూరు జిల్లా, రొంపిచర్ల ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి కార్యాలయానికి హాజరు కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల నమోదు, పరిశీలన వంటి కీలక పనులు కొనసాగుతున్న సమయంలో అధికారి అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. ఈ నెల 22, 23 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు, పరిశీలన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా.. 23న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. సంబంధిత సమాచారాన్ని ఎంపీడీవో లాగిన్ ద్వారా ఉన్నతాధికారులకు పంపాల్సి ఉంటుంది. ఇందుకు ఓటీపీ అవసరం కావడంతో ఎంపీడీవో అందుబాటులో లేక సిబ్బంది పదేపదే ఫోన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపణలు ఉన్నాయి. పర్యవేక్షణ కరవు.. ఎన్నికల పనులను మండలస్థాయిలో సమన్వయం చేయాల్సిన అధికారి అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇతర సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీడీవో వారానికి పరిమిత రోజులే కార్యాలయానికి వస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. సెలవుపై స్పష్టత ఏదీ? ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా ఎంపీడీవో కార్యాలయానికి రాలేదని స్థానికులు చెబుతున్నారు. కీలకమైన ఎన్నికల పనులు జరుగుతున్న సమయంలో శనివారం కార్యాలయానికి గైర్హాజరు కావడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆయన సెలవు విషయంపై స్పష్టత లేకపోవడంతో మరింత చర్చకు దారితీసింది. ఎన్నికల విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అభివృద్ధి అధికారులు, ఇతర సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.




ఎంపీడీవో వారానికి పరిమిత రోజులే కార్యాలయానికి వస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. సెలవుపై స్పష్టత ఏదీ? ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా ఎంపీడీవో కార్యాలయానికి రాలేదని స్థానికులు చెబుతున్నారు. కీలకమైనఉన్నతాధికారులు స్పందించి ఎంపీడీవో పనితీరుపై పరిశీలన చేయాలని పలువురు కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎం పి అంబికా




అనంత పురం ఆగస్టు 22 నేటి శుభోదయం అనంతపురం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పుట్లూరు మండలానికి చెందిన చిరంజీవి సుభాన్ (సన్ ఆఫ్ తలారి పాసుల శంకర్ బాబు) కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ?1,04,620/- విలువైన చెక్కును ఎం పి అంబికా లక్ష్మీనారాయణ అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోంది. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం తరఫున సహాయం అందేలా కృషి చేయడం మా బాధ్యత. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. లబ్ధిదారుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంతమేర ఉపశమనం కలుగుతుంది అని ఎం పి అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# గుడివాడలో ఎమ్మెల్సీ వర్ల రామయ్యకు ఆత్మీయ సత్కారం చేసిన...విశ్వ భారతి చైర్మన్ పొట్లూరి,

**- స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి నిబద్ధత కలిగిన వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం సంతోషం: యలవర్తి**

**- గుడివాడతో తనకు అవినాభావ సంబంధం ఉంది:ఎమ్మెల్సీ వర్ల రామయ్య**





గుడివాడ, ఆగష్టు 22 నేటి శుభోదయ :గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్యను, విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. శనివారం గుడివాడ రాజేంద్రనగర్‌లోని శ్రీమన్నారాయణ స్వగృహానికి వర్ల రామయ్య ఆత్మీయ పూర్వకంగా వచ్చారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ తో పాటు స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి, క్వాలిటీ ఫీడ్స్ డైరెక్టర్ కోగంటి ఆంజనేయులు వర్ల రామయ్యకు శాలువాలతో గౌరవ సత్కారం చేశారు. నిబద్ధతతో పనిచేసే వర్ల రామయ్యకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల యలవర్తి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. సమర్థవంతమైన వారికి పదవులు కట్టబెట్టడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ వర్ల రామయ్య మాట్లాడుతూ గుడివాడతో తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. 1975లో పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం తొలిసారిగా గుడివాడకు వచ్చానని గుర్తు చేసుకున్నారు. అప్పటి నుంచి విద్యావేత్త పొట్లూరి శ్రీమన్నారాయణతో తనకు అనుబంధం ఏర్పడిందన్నారు. తర్వాత గుడివాడ వన్‌టౌన్, టూటౌన్ ఎస్ఐగా చాలాకాలం పనిచేశానని తెలిపారు. ఆ సమయంలో శ్రీమన్నారాయణతో పాటు గుడివాడ ప్రజలందరితో తనకు సోదర అనుబంధం ఏర్పడిందన్నారు. నిబద్ధతతో పనిచేసే వర్ల రామయ్యకు గవర్నర్ కోటాలో సమర్థవంతమైన వారికి పదవులు కట్టబెట్టడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ వర్ల రామయ్య మాట్లాడుతూ గుడివాడతో తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. 1975లో పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టినఅదే అనుబంధంతో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీమన్నారాయణ ఆశీస్సులు తీసుకునేందుకు గుడివాడకు వచ్చానని వర్ల రామయ్య తెలిపారు. తనపై శ్రీమన్నారాయణకు ఉన్న అభిమానం, తమ మధ్య ఉన్న అనుబంధం భవిష్యత్తులో కూడా కొనసాగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీ వర్ల రామయ్య పేర్కొన్నారు.

# కంబాల' బంగారు వరలక్ష్మి కానుక -4 గ్రాండ్ సక్సెస్..!!

**- లక్ష మందికి పట్టు చీరలు పంపిణీ...! - మూడు నియోజకవర్గాల్లో నాలుగు వేల మందికి బంగారు రూపులు పంపిణీ. - విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు..**






రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (నేటి శుభోదయ); మహిళామూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు సంకల్పించిన, బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 (2026) గ్రాండ్ సక్సెస్ అయ్యింది. రాజానగరంలోని మాధవి ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాత్రి ముగింపు కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. రాజానగరంలో మూడోవ రోజు ఆఖరి నాడు రాజానగరం, శ్రీకృష్ణ పట్నం, పుణ్యక్షేత్రం, మల్లంపూడి, సంపత్ నగర్, రామస్వామి పేట, కొండగుంటూరు, పరిజల్లిపేట, కనావరం , చక్రద్వారబంధం గ్రామాలకు సంబంధించి నిర్వహించిన, లక్కీడ్రాలో గెలిపోందిన 220 మంది మహిళ విజేతలకు బంగారు రూపులు, పట్టు చీరలు, పసుపు కుంకుమలను కంబాల దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే 3,500 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసారు. శ్రావణమాసంలో ప్రతి పేద మహిళకు కూడా పట్టు చీరను అందించాలని ఉద్దేశంతో, గత నెల 11వ తేదీ నుంచి నేలాఖరి వరకు కంబాల కానుక వనితల వేడుక కార్యక్రమం ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 50 గ్రామాల్లో మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు పంపిణీ చేసారు. ఈ నెల 3 తేదినుంచి బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గోకవరం, కోరుకొండ, ఇందుకూరుపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, చవిటిదిబ్బలు, రంపచోడవరం, సీతానగరం, రాజానగరం మండలాల పరిధిలో గ్రామాలకు లక్కీడ్రా నిర్వహించి డ్రాలో గెలిపోందిన విజేతలకు బంగారు వరలక్ష్మి రూపులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడం, శ్రావణమాసంలో ప్రతి పేద మహిళ బంగారు రూపుతో వరలక్ష్మి వ్రతం జరుపుకోవాలనే సంకల్పంతో 2023లో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమానికి రూపకల్పన చేసామన్నారు. ఈ కార్యక్రమం గొప్ప విజయం కావడంతో ఈ ఏడాది సీజన్- 4 ప్రారంభించమన్నారు. 150 మంది సిబ్బందితో ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసుల సహకారంతో ప్రతిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలు నిరాశ చెందకుండా, ఒట్టి చేతులతో తిరిగి ఇంటికి వెళ్ళకుండా వారందరికీ పట్టుచీరలు, పసుపు కుంకుమను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కులమతాలకు అతీతంగా డ్రాలో గెలిపోందిన ముస్లిం, క్రిస్టియన్ మహిళలకు కూడా బంగారు రూపులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిన్నటి వరకు లక్ష పట్టు చీరలు పంపిణీ చేశామని, అలాగే మూడు మూడు నియోజకవర్గాల పరిధిలో నాలుగు వేల పైగా బంగారు రూపులను ఉచితంగా పంపిణీ చేసామని వెల్లడించారు. ప్రతిచోట కూడా అడుగడుగున, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, నీరాజనాలు పట్టడం జరిగిందన్నారు. కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో దిగ్విజయంగా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, పోలీసులకు ప్రతి ఒక్కరికి కంబాల శ్రీనివాసరావు పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి రామలింగం కి ప్రెస్ క్లబ్ నివాళులు..!!







రాజమహేంద్రవరం, ఆగస్టు22, (నేటి శుభోదయ); సీనియర్ పాత్రికేయులు స్వర్గీయ దేవులపల్లి రామలింగేశ్వర శర్మ (వెలుగు రామలింగం) అకాల మృతికి చింతిస్తూ ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం సంతాప సభ జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతా బాల విజయ సారధి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న జర్నలిస్టులు ముందుగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు శైలేంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మండేల శ్రీరామమూర్తి, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ గోపి, మాజీ అధ్యక్షులు రామనారాయణ, తదితరులు మాట్లాడారు. రామలింగంతో వారి అనుబంధాన్ని తెలిపారు. పంచుకున్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడు కుంటూ జర్నలిజంలో 40 ఏళ్ల ఆయన ప్రస్తానం నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ట్రెజరర్ పురుషోత్తం కుమార్, కార్యవర్గ సభ్యులు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నర్సరీ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ముఖా ముఖి పోటీ..!!

రాజమహేంద్రవరం, ఆగస్ట్ 22, (నేటి శుభోదయ) సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం శనివారం ముగిసింది. పోటీ నుంచి పలువురు అభ్యర్థులు స్వచ్ఛందంగా తప్పుకోవడం, డ్రా తీయడం తో పలు వార్డుల ఏకగ్రీవమయ్యాయి. మొత్తం 11 వార్డులకు గాను 9 వార్డులు ఏకగ్రీవమవ్వగా 3 , 7 వార్డులలో పోటీ జరగ నుంది. 1వ వార్డు నుంచి కామిశెట్టి వెంకటేష్,2వ వార్డు నుంచి ఉండమట్ల అర్జున్, 4వ వార్డు నుంచి గట్టా కృష్ణ భగవాన్, 5వ వార్డు నుంచి సానా పల్లపురాజు, 6వ వార్డు నుంచి దేగల రాము, 8వ వార్డు నుంచి బోడపాటి చంద్రశేఖర్, 9వ వార్డు నుంచి పాటంశెట్టి శ్రీనివాసు, 10వ వార్డు నుంచి తాడాల సత్యనారాయణ, 11వ వార్డు నుంచి అన్నం దేవుల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. "అధ్యక్ష పదవికి ద్విముఖ పోటీ" అసోసియేషన్ అధ్యక్ష పదవికి దాఖలైన నామినేషన్లలో ఉపసంహరణ అనంతరం బొరుసు సుబ్బారాయుడు,రత్నం అయ్యప్ప ఇద్దరు మాత్రమే బరిలో మిగిలారు. దీంతో అధ్యక్ష పదవికి ద్విముఖ పోరు నెలకొంది. సుబ్బారాయుడు కు కొబ్బరి చెట్టు, అయ్యప్పకు ట్రాక్టర్ ఎన్నికల గుర్తులుగా కేటాయించారు .తదుపరి ప్రక్రియను ఎన్నికల కమిటీ నిర్వహించనుంది.






# మెగా స్థాయిలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సంబరాలు. కేక్ కట్ చేసిన టీ డీ పీ యువ నాయకులు బొండా రవితేజ




విజయవాడ, ఆగస్టు 22 (నేటి శుభోదయ):- గాంధీనగర్ శైలజా థియేటర్ సమీపంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా శనివారం సాయంత్రం మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షులు కటికి రాకేష్ నాథ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారని కొనియాడారు. చిరంజీవి వేసిన బలమైన పునాదులపై మెగా కుటుంబానికి చెందిన ఎంతోమంది హీరోలు సినీ రంగంలో మంచి స్థాయికి ఎదిగారని అన్నారు. అనంతరం బొండా రవితేజ చేతుల మీదుగా కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు, సీనియర్ మెగా అభిమానులకు మెగా ఇన్సూరెన్స్ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. రక్తదానం, నేత్రదానం వంటఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు లకనం శ్యామ్ ప్రసాద్, సోడిశెట్టి కృష్ణప్రసాద్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రత్నం రమేష్, కొడాలి చంద్రశేఖర్, పసుపులేటి శ్రీధర్, మారసు రమణ, వెంపాడ యుగంధర్, దాసిన జగదీష్, బండారు సందీప్ తదితరులు, సీనియర్ మెగా అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గుడివాడలో పద్మ విభూషణ్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు





గుడివాడ, ఆగష్టు 22 నేటి శుభోదయ : గుడివాడ లో పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు పలు ప్రాంతాలలో ఘనం గా నిర్వహించారు. పూరషోత్తం ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొడాలి శ్రీవేంకటేశ్వరరావు కేకును కట్ చేయగా జనసేన పార్టీ కార్యాలయంలో బూరగడ్డ శ్రీకాంత్, శాయన రాజేష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. చిరంజీవి ఫాన్స్ మెకా మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేకును ఐ. ఎఫ్. ఎస్. మాజీ అధికారి కె. భాస్కరరావు కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు సినీ రంగంలో ఎందరికో ఆదర్శనీయమైన వ్యక్తి చిరంజీవని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది సినీ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. చిరంజీవి నూతన చిత్రం కాకా టైటిల్ లాంచ్ చేయడం జరిగిందని ఆ సినిమా కూడా మంచి విజయం సాధించాలని కోరారు. బూరగడ్డ శ్రీకాంత్, శాయన రాజేష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. చిరంజీవి ఫాన్స్ మెకా మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేకును ఐ. ఎఫ్. ఎస్. మాజీ అధికారి కె. భాస్కరరావు కేకును కటరెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన పుట్టినరోజును అభిమానులు పండుగలాగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎందరికో ఆదర్శనీయమైన చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నాయకులు, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కంటే వినయ్ తేజ' వైబ్ కిచెన్ అండ్ లంచ్ రెస్టారెంట్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..!!

కోరుకొండ, ఆగస్టు 22 (నేటి శుభోదయ); తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నారాయణపురంలో యువ నాయకుడు కంటే వినయ్ తేజ నూతనంగా ఏర్పాటు చేసిన ది వైబ్ కిచెన్ అండ్ లంచ్ రెస్టారెంట్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మె ల్యే జక్కంపూడి రాజా శుక్రవారం ప్రారంభించారు. ముందుగా పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'ది వైబ్ కిచెన్ అండ్ లంచ్ రెస్టారెంట్' నిర్వాహకులు కంటే తేజ, దంపతులు జక్కంపూడి రాజాకు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు ప్రారంభోత్సవ వేడుకలకు ప్రత్యేకంగా హాజరయ్యారు.





NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .